# నీ తీర్మానమేమి?

## క్రీస్తుకు తీర్చిన తీర్పులు,[1] పరిశీలన

క్రీస్తు రక్తముచే రక్షింపబడిన మనం సిలువవైపు మిళితమైన ఉద్వేగాలతో చూస్తాం: ఆయన శ్రమలపట్ల విచారము, మన రక్షణనుబట్టి ఆనందము మనకు కలుగుతుంది. మొదటి శతాబ్దంలో, ఒక సగటు మనిషి సిలువవైపు చూచినప్పుడు, వేదన–అవమానము తప్ప మరేమియు అతనికి కానరాలేదు (1 కొరింథీ. 1:18; గలతీ. 3:13; హెబ్రీ. 12:2లను చూడు). ఆది సువార్తికులు ఎదుర్కొన్న మహాగొప్ప సవాలు ఏమంటే–రోమా సిలువపై మరణించిన ఒకరు రక్షకుడయ్యే అవకాశముందా అనే పరపక్షద్వేషమే. ఈ సవాలును ఎదుర్కొంటూ పౌలు యిలా రాశాడు: "... మేము సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించుచున్నాము. ఆయన యూదులకు ఆటంకముగాను అన్యజనులకు వెఱ్ఱితనము గాను ఉన్నాడు" (1 కొరింథీ. 1:23).

నేరస్థునిగా నిర్ణయింపబడి క్రీస్తు మృతిపొందాడన్న వాస్తవం నేటికిని కొందరికి ఆటంకంగానే తోస్తుంది. యూదులు రోమీయులు క్రీస్తుకు మరణ దండన విధించారన్న విషయాన్ని క్రైస్తవ్యం ఎత్తి చూపుతుంది. తన కాలంలో రెండు మతాలకు, రాజకీయ వ్యవస్థలకు సంబంధించినవారు దోషిగా తీర్పునిచ్చిన వానిని లోక రక్షకుడని తలంచడం హాస్యాస్పదమని వారంటారు. ఈలాటి ఆక్షేపణలకు బదులివ్వడానికి గాను, క్రీస్తుకు తీర్పులు తీర్చబడే సమయంలో నిజంగా ఏమి జరిగిందో మనం తేటగా గ్రహించాలి.[2] నిర్దోషియైన ఒకరికి మరణదండనను ఎందుకు విధించారో మనం ఎరుగవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఈ ప్రసంగంలో, యూదులు, రోమీయులు ప్రభువునకు తీర్పు తీర్చిన ప్రత్యేకమైన విషయాలమీద మన దృష్టిని నిలుపుతాం:[3] ప్రభువుకు తీర్పు తీర్చిన వారి స్వభావాలను మనం పరిశీలించుదాం. జరిగిన చట్ట విరుద్ధమైన విధానాలను చూద్దాం. యేసు దేవుని కుమారుడు కాడని నిరూపించడానికి బదులు, అవి ఆయన దేవుని కుమారుడని రుజువు చేస్తున్నట్టు మనం చూస్తాం. ప్రసంగం ముగియక ముందు ప్రస్తుతానికి దాన్ని వర్తింపజేద్దాం: కీస్తు నేటికిని "తీర్పు తీర్చబడుతూనే" ఉన్నారు [అనేక హృదయాలలో]. ప్రస్తుతం నీ హృదయంలో ఆయన తీర్పు తీర్చబడుతూనే యుండవచ్చు; ఆయనను గూర్చిన నీ విశ్వాసమేదో యింకను నిర్ణయించు కొనకయే ఉండవచ్చు. నీవు నీ అభిప్రాయం వ్యక్తపరచడానికి అవకాశం పొందావు: ఆయన దోషియా లేక నిర్దోషియా? ఆయన నిజముగా నేరస్థుడా లేక క్రీస్తా? ఆయన నియమాన్ని అతిక్రమించినవాడా లేక నీ ప్రభువా?

# క్రీస్తు మొదటి శతాబ్దంలో నేర విచారణలో నిలిచారు

**పరపక్షద్వేషం అత్యధికంగా ఉంది (సన్‌హెడ్రిన్)**

సన్‌హెడ్రిన్ ఎదుట క్రీస్తుకు జరిగిన "తీర్పు"తో ఆరంభించుదాం. యూదా మత నాయకులు న్యాయం కొరకు వెదకలేదు – కొన్ని వారాలకు ముందుగా వారు తీసుకొన్న నిర్ణయాన్ని సమర్థించుకొన వెదకారు (యోహాను 11:47–53, 57). "యూదులు న్యాయ నిర్ణయం అనే నటనతో యేసును చంప యత్నించారని హార్వార్డ్ ప్రొఫెసరును,[4] అమెరికాలోని ప్రఖ్యాత న్యాయమూర్తియునైన (1846) గ్రీన్‌లీఫ్ అభిప్రాయపడ్డాడు."[5]

చట్ట సంబంధమైన సంగతులు ఎక్కువగా తెలియని మనకే – యూదులు ప్రభువైన యేసుకు తీర్చిన "తీర్పు" న్యాయ సమ్మతంగా లేదని తెలియవస్తుంది. కయపకును అతని అనుచరులకును గల పక్షపాత బుద్ధిని మత్తయి బయటపెట్టాడు: "ప్రధాన యాజకులును, మహా సభవారందరును, యేసును చంపవలెనని ఆయనకు విరోధముగా అబద్ధ సాక్ష్యము వెదకుచుండిరి. కాని అబద్ధసాక్షులనేకులు వచ్చినను సాక్ష్యమేమియు దొరకలేదు" (మత్తయి 26:59, 60ఎ). అబద్ధ సాక్ష్యము పలుకుటను గూర్చి మోషే ధర్మశాస్త్రము బహు తేటగా పలికింది (నిర్గ. 20:16; ద్వితీయో. 19:15–21).

క్రీస్తును పిలాతు ఎదుటికి తెచ్చిన విధానంలో కూడా మహా సభ (సన్‌హెడ్రిన్) యథార్థంగా లేదు. దేవదూషణ అనే మతసంబంధమైన నేరారోపణ నుండి (మత్తయి 26:65, 66) తిరుగుబాటుకు ప్రేరేపిస్తున్నాడన్న రాజకీయపు నేరారోపణకు విషయాన్ని ఫిరాయించారు (మార్చారు) (లూకా 23:2). పైగా, పిలాతు ఎదుట వారు చేసిన నేరారోపణలకు, యూదుల మధ్య జరిగిన తీర్పులో ఏ విధమైన రుజువును చూప లేదు. (తరువాత చర్చింపబడబోయే) రోమీయుల ఎదుట జరిగిన తీర్పు అంతటిలో, మహా సభ యొక్క శీలము వైరుధ్యమైన పొసగని స్థితిలో నిలిచియుంది:

- క్రీస్తుపై దేవ దూషణ అనే నేరం మోపారు, తరువాత యెహోవా దేవుడు వారి ఏలిక (రాజు) అన్న సత్యాన్ని కాదన్నట్టు ప్రవర్తించారు (యోహాను 19:15) – నిజానికి అదే దేవ దూషణకు సంబంధించిన భావన.
- కలహాన్ని రేపిన వ్యక్తియన్నట్టు వారాయనపై నేరం మోపారు (లూకా 23:5), పిలాతుపై ఒత్తిడి తేవడానికి వారే కలహాన్ని రేపారు (మత్తయి 27:24).
- రాజద్రోహాన్ని బట్టి క్రీస్తును విడిపింప వీలులేదని వారాయన మీద నేరం మోపారు (లూకా 23:2), అదే సమయంలో రాజద్రోహం విషయంలో నేరస్థుడైన వానిని విడిపింపగోరారు (మార్కు 15:7, 11).

ఏదియెలాగున్నా, సమస్య యూదుల న్యాయ విధానానిది కాదు. కాని చట్టాన్ని అమలు చేసేవారి హృదయసంబంధమైన దోషాన్నిబట్టి ఆ దినాన యిలా జరిగిందని గ్రహించాలి. యూదుల న్యాయచట్టం లోకంలో బహు దయగలిగినదైయున్నట్టు

గుర్తింపబడింది. నేరం ఎంత ఘోరమైనదైనా, ఇశ్రాయేలీయుని ప్రాణం బహు విలువ య్యింది గాను, వాని జీవితాన్ని కాపాడడానికి చట్టపరమైన జాగ్రత్తలు తీసికోవలసిందిగాను సూచిస్తుంది. *The Mishnah*[6] అని పిలువబడే రెండవ శతాబ్దపు యూదుల రచనలో యూదుల న్యాయచట్ట విధానాలు వ్రాయబడ్డాయి. క్రీస్తు తీర్పుతీర్చ బడినప్పుడు అమలులో ఉన్న నియమాలకు సంబంధించి కొన్ని ప్రశ్నలున్నాయి, అయితే, ఆ సమయంలో, చట్టపరమైన భద్రతలు కనీసం ఈ క్రింది వాటిని చేర్చాయి:

- మరణదండనకు సంబంధించిన కేసులు కేవలం పగటిపూటే విచారించాలి (*Mishnah*, Sanhedrin 4.1). తీర్పు నిర్ణయంలో కమ్ముకున్న అలసటను నిరోధించడానికి.
- నేరస్థుని విడిపించే మార్గాలేమైనా ఉన్నాయేమోనని న్యాయాధిపతులు వెదకాలి గాని, అతనిమీద నేరాన్ని మోపే మార్గాలేమైన ఉన్నాయో అని దీక్షపూన కూడదు (*Mishnah*, Sanhedrin 4.1; 4. 5; 5.4).
- మరణ దండన విషయంలో న్యాయాధిపతులు ఏకాభిప్రాయంలేకుంటే చెల్లదు. (*Mishnah*, Sanhedrin 4.1). ఏదో కొందరి వ్యక్తులు చేసిన తీర్మానం కంటె, ఏకాభిప్రాయం కలిగిన ఓటు జనసమూహ తీర్మానాన్ని సూచిస్తుంది.
- మహాసభ ఒకేదినాన మనుష్యుని దోషం కనుగొని అదే రోజున వారికి మరణ శిక్ష విధింపకూడదు. (సన్‌హెడ్రిన్ *Mishnah*, Sanhedrin 4.1; 5.5). వారు చేయబోయే నిర్ణయాన్ని గురించి యింటికి వెళ్లి ఆలోచించుకోవాలి.
- అధ్యక్షతవహించే ప్రధాన యాజకుడు, కేసు విషయంలో తన అభిప్రాయాన్ని తెలియజేయకూడదు. ఎందుకంటే అతనికుండే పలుకుబడి ఎంత గొప్పదంటే అది చిన్నవారి అభిప్రాయాన్ని త్రిప్పివేస్తుంది. (*Mishnah*, Sanhedrin 4.2).[7]

యూదులు క్రీస్తుకు "తీర్పు" తీర్చడంలో ఈ ప్రాథమిక సూత్రాలన్నీ అతిక్రమించారు:

- రాత్రియందు ఆయనకు తీర్పు తీర్చి దోషి అని అన్నారు (మత్తయి 26:57, 66; 27:1).
- ఆయన నిర్దోషియని రుజువు చేయడానికి న్యాయాధిపతులు ఏ విధమైన అక్కరయు కనుపరచలేదు సరిగదా, కేవలం ఆయన దోషియని చెప్పడానికే ప్రయత్నించారు (మత్తయి 26:59).
- క్రీస్తుకు వ్యతిరేకంగా మహాసభవారి ఓటు ఏకాభిప్రాయం లేనిదిగానే గోచరించింది (మార్కు 14:64; లూకా 22:70, 71; మత్తయి 27:1; మార్కు 15:1; లూకా 23:1లను చూడు).[8]
- తీర్పు, శిక్ష అనే రెండు ఒకే రాత్రి చేయబడ్డాయి (మత్తయి 26:65, 66; 27:1).
- ప్రధాన యాజకుడు తన అభిప్రాయాన్ని తెలిపి, దాన్ని స్థిరపరచుదని సభవారిని

అడిగాడు (మత్తయి 26:65, 66).

యూదులు క్రీస్తుకు తీర్పు తీర్చిన బైబిలు వర్ణన నమ్మదగినదని[9] అంగీకరించితే అందులో ఎన్నో చట్టవిరుద్ధమైన కార్యాలు జరిగాయనడంలో సందేహం లేదు,[10] కాని ఎన్ని జరిగాయనేదే సమస్య.[11] ప్రస్తావించిన జాబితాతో అలాటివి యింకా కొన్ని చేర్చవచ్చు:[12]

- ప్రధాన యాజకుని యింటిలో అసంబద్ధంగా సభ సమకూడింది (*Mishnah,* Sanhedrin 11:2).
- పండుగ దినమున తీర్పు ఏర్పాటు చేయబడింది (*Mishnah,* Sanhedrin 4:1).
- క్రీస్తు దేవదూషణ చేసినట్టు నేరం మోపబడింది, ఆయన ప్రతిపాదన "దేవదూషణకు" న్యాయ నిర్ధారణచేసే ప్రమాణాన్ని తాకలేదు. ధర్మశాస్త్రం ప్రకారం "దేవదూషణ" అంటే దేవుని తిట్టడం (లేవీ. 24:15, 16). రబ్బీల ప్రకారం, దేవుని నామాన్ని విడిగా ఉచ్చరిస్తేనే దేవదూషణ చేసినట్టు (*Mishnah,* Sanhedrin 7:5).

మరల, నేను చెప్పేదేమంటే, సమస్య యూదుల న్యాయచట్టానికి సంబంధించింది కాదు, కాని ఆ చట్టాన్ని అమలుపరచడానికి బాధ్యత వహించిన వారిదై యుంది. యేసు యూదులచే తీర్పు తీర్చబడి దోషిగా గుర్తింపబడలేదు. కాని, ఆయన దోషియని ఎంచి ఆ తరువాత తీర్పు తీర్చారు. యూదుల మహా సభ ఎదుట యేసుకు జరిగిన నేరవిచారణనుగూర్చి సువార్త రచనలను పక్షపాతంలేకుండ చదివిన ఎవనియందైనా, "ఆయన దోషికాడు" అనే అభిప్రాయాన్నే పుట్టిస్తుంది!

**రాజకీయాలు అధికారం కలిగియుంటాయి: పిలాతు**

రోమీయుల తీర్పుల యొద్దకు మళ్లుదాం. రోమీయుల న్యాయశాస్త్రం ప్రకారం క్రీస్తుకు పిలాతు ఎదుట క్రమమైన విధానంలో తీర్పు ప్రారంభమయ్యింది. రోమా సామ్రాజ్యానికి న్యాయం ప్రాముఖ్యం; "ఆకాశాలే రాలిపోయినా, 'న్యాయం జరగాలనేది రోమీయుల (మోటో) లక్ష్యం.'"[13] "పిలాతు ఎదుట క్రీస్తుకు జరిగిన తీర్పు, అధిపతియొక్క నేరవిచారణకు సంబంధించి వారి దేశీయ విధానంలో జరిగిందని విషయం తెలిసినవారు అంటారు."[14]
ప్రాథమిక విధానం ఈ క్రింది విధంగా జరిగింది:

- కేసును విచారించడానికి గవర్నరు బాధ్యుడు; విచారణను గమనించి తమ అభిప్రాయాన్ని తెలియజేసే మరెవ్వరూ లేరు.
- గవర్నరు నేరారోపణలు విన్నాడు.

- నిందితుని (అధిపతి) గవర్నరు ప్రశ్నించాడు.
- అలాచేయవలసిన అవసరం ఉందా అని గవర్నరు తన సలహాదారుల యొద్ద విచారించాడు.
- తన విచారణ (పరిశీలన) ముగించాక గవర్నరు తీర్పు వేదిక మీద కూర్చుండి తన అభిప్రాయాన్ని తెలియజేశాడు "మరణదండన న్యాయ పీఠంమీద కూర్చున్న మెజిస్ట్రేట్ ప్రకటించాలని రోమా చట్టం కోరుతుంది."[15]

ప్రారంభదశలో, రోమీయులు క్రీస్తుకు తీర్పు తీర్చడంలో ఈ క్రమాన్ని అనుసరించారు:

- యేసును పిలాతుకు అప్పగించారు (మత్తయి 27:2; మార్కు 15:1; లూకా 23:1); విచారణ జరిగించడానికి సంపూర్ణంగా అధిపతి బాధ్యుడైయుంటాడు.
- యూదుల నాయకులు తమ నేరారోపణలను పిలాతుకు వినిపించారు (యోహాను 18:29, 30; లూకా 23:2).
- పిలాతు ప్రభువైన యేసును ప్రశ్నించాడు (మత్తయి 27:11; మార్కు 15:2; లూకా 23:3; యోహాను 18:33–38).
- క్రీస్తును పిలాతును హేరోదు నొద్దకు పంపడంలో మరొక అభిప్రాయాన్ని వెదకడంగా వ్యాఖ్యానించవచ్చు (లూకా 23:15 చూడు).
- న్యాయ పీఠమీద కూర్చుండడం పలుమార్లు ప్రస్తావించబడింది (మత్తయి 27:19; యోహాను 19:13); పిలాతు రోమా అధిపతికి ప్రతినిధిగా మాట్లాడారు. "పొంతిపిలాతు [న్యాయ పీఠంమీద కూర్చుండినప్పుడు], అతడు రోము."[16]

నియమింపబడిన విధానాన్ని పిలాతు జరిగించడంలో సమస్యలేదు. ఇంతకు సమస్య ఏమంటే, అతడు, తన తీర్పును ఉచ్చరించిన తరువాత అతడు దానిమీద స్థిరంగా నిలిచియుండ లేదు. అతడు ప్రభువును ప్రశ్నించిన తరువాత, ఆయనపై నేరం మోపినవారి తట్టు తిరిగి, "ఈయన యందు నాకు ఏ దోషము కానరాలేదు" అని ఉచ్చరించాడు (లూకా 23:4; 14 వచనం చూడు). "ఈ మనిషిమీద నేరానికి ఏ ఆధారము లేదు" అని NIV అంది, ఆ సమయంలో, అతడు ప్రభువును విడిచి ఉండవలసింది[17] – కాని అతడు అలా చేయలేదు.

తీర్పు జరుగుచుండిన సమయంలో, "దోషికాడు" అని ప్రభువును గూర్చి పిలాతు పలుమార్లు ప్రకటించాడు!:[18]

> ఈ మనుష్యునియందు నాకు ఏ నేరమును కనబడలేదనెను (లూకా 23:4).
>
> ... ఇదిగో నేను మీయెదుట ఇతని విమర్శింపగా మీరితని మీద మోపిన నేరములలో ఒక్కటైనను నాకు కనబడలేదు. హేరోదునకు కూడ కనబడలేదు (లూకా 23:14, 15ఎ).

మూడవ మారు అతడు – ఎందుకు? ఇతడు ఏ దుష్కార్యము చేసెను? ఇతని యందు మరణమునకు తగిన నేరమేమియు నాకు అగపడలేదు గనుక ఇతని శిక్షించి విడుదల చేతునని వారితో చెప్పెను (లూకా 23:22).

(పిలాతు) ... బయటనున్న యూదుల యొద్దకు తిరిగివెళ్లి – అతనియందు ఏ దోషమును నాకు కనబడలేదు (యోహాను 18:38).

పిలాతు మరల వెలుపలికి వచ్చి –ఇదిగో ఈయన యందు ఏ దోషమును నాకు కనబడలేదు మీకు తెలియునట్లు ఈయనను మీయొద్దకు వెలుపలుకి తీసికొని వచ్చుచున్నానని వారితో అనెను (యోహాను 19:4).

పిలాతు, ... ఆయన యందు ఏ దోషమును నాకు కనబడలేదు (యోహాను 19:6బి).

"రెండింతల అపాయాని"కి[19] వ్యతిరేకంగా నిషేధాన్ని విధించేదే న్యాయానికి ప్రాథమిక సూత్రమైయుంది. "రెండింతల అపాయకరమైన" చట్టాలు సూచించేదేమంటే – ఒకసారి ఒక వ్యక్తి నిర్దోషియని తీర్పు తీర్చిన తరువాత ఆ వ్యక్తిని రెండవసారి న్యాయవిమర్శ చేయకూడదు. పిలాతు యెదుట క్రీస్తు తీర్పు తీర్చబడడానికి సంబంధించి, ఆయన కేవలం రెండింతల అపాయానికి కాదు "మూడింతల అపాయాని"కి ... అంతకంటె ఎక్కువకు గురయ్యారు.

"ఏ దోషము లేనివాడని" పిలాతు యిచ్చిన తీర్పును అతడు అమలుచేయలేక పోయిన క్షణంనుంచి వాదనలో న్యాయం నశించింది. యేసు మృతిపొందాలని సన్‌హెడ్రిన్ ఎందుకు యేసును చంపాలని కోరుతున్నాడో గవర్నరుకు తేటగా తెలిసిపోయింది. అందులో ఏ సందేహములేదు (మత్తయి 27:18; మార్కు 15:10), అయినా అతడు ఆయనను విడిచిపెట్టలేదు. క్రీస్తు నిర్దోషియన్న సంగతి నిస్సందేహంగా అతడు ఎరుగును, అయినా అతడు ఆయనను కొరడాలతో కొట్టించాడు. మరణమునకు తగిన పనేది క్రీస్తు చేయలేదని అతని నోరే చెప్పుతుంది, అయినా ఆయనను సిలువ వేయడానికి అప్పగించాడు.

పిలాతు తాను ఎందుకు అలా చేశాడంటే, అందులో అతనికి రాజకీయ లబ్ధి ఉంది.[20] – రాజకీయంగా అది అతడు చేయదగిందేగాని. అది అతని కార్యాన్ని సమర్థించదు. యూదులు అతనిపై ఎక్కువ వత్తిడిని పెంచగా, "ఒక అధికారి యొద్దనుండి మరియొకని యొద్దకు క్రీస్తును క్షమింపజాలని వేగముతో తరిమారు,"[21] అదంతా అయిన తరువాత, చివరికి పిలాతు ఆయనను "సిలువ వేయడానికి అప్పగించాడు" (మత్తయి 27:26).

క్రీస్తును నేరవిచారణచేసి, ఆయన దోషియని పిలాతు కనుగొనలేక పోయాడు – పైగా ఆయన నిర్దోషియని రోమా గవర్నరు మాటి మాటికి ప్రతిపాదిస్తునే వచ్చాడు. ఆయన నేరవిచారణ చేయబడిన సమయంలో, ఆయనను గమనించిన వారందరు ఆయన నిర్దోషి యన్న సంగతిని గ్రహించారు. ఆయన నిర్దోషియేనని తన శత్రువులు కూడ ఎరుగుదురు.[22] ఆయన నిర్దోషియని పిలాతుకు తెలుసు. పిలాతు భార్యకు కూడ తెలుసు (మత్తయి 27:19). ఆయన నిర్దోషియని హేరోదుకు తెలుసు (లూకా 23:15). ఆయన నిర్దోషియని తన్ను అప్పగించిన యూదాకు తెలుసు (మత్తయి 27:4). క్రీస్తుతో కూడ

సిలువేయబడిన దొంగలలో కనీసం ఒకనికి ఆయన నిర్దోషియని తెలుసు (లూకా 23:41). సిలువేయబడే పనికి బాధ్యుడైయుండిన శతాధిపతికి ఆయన నిర్దోషియని తెలుసు (మత్తయి 27:54; మార్కు 15:39లను చూడు).

## ఇరవైయొకటవ శతాబ్దంలో క్రీస్తు నేర విచారణలో నిలిచారు

మొదటి శతాబ్దంనుండి మనం ఇరవైయొకటవ శతాబ్దానికి వెళ్ళుదాం, క్రీస్తును గూర్చి యితరుల అభిప్రాయాలను మనం చూచాం. అయితే యిప్పుడు ఆయనను గూర్చి, "నీ అభిప్రాయమేమైయుందని?" నేను అడుగుతున్నా. తొందరపడి జవాబు యివ్వకు. నీ తీర్మానానికున్న ప్రాముఖ్యమేమో నీవు గ్రహించవలసియుంటుంది.

"నా అభిప్రాయము, ఆయన దోషి కాదు! క్రీస్తు మరణానికి పాత్రుడుకాడు." అని ఊరకనే ఎవరైనా అనవచ్చు. కాని ఆయన దేవుని కుమారుడని, నీ జీవితపు ప్రభువు అని ఆయనను సంపూర్ణముగా అంగీకరించనంతవరకు ఆయన "నిర్దోషి"యని నీవు నిలకడగా చెప్పలేవు.

నేను దీన్ని రూఢిగా ఎందుకు చెప్పుతున్నాను? యూదులచేతను రోమీయుల చేతను ప్రభువు ఎందుకు దోషియని తీర్పు తీర్చబడ్డారో ఒకసారి తిరిగి ఆలోచనచేయి. తాను దేవుని కుమారుడని అంగీకరించినప్పుడు, క్రీస్తు దేవదూషణ చేసినట్టు యూదుల నాయకులు ఆయనపై నేరం మోపారు (మత్తయి 26:63-66). ఆయన దేవత్వాన్ని వారు అంగీకరించడానికి యిష్టపడలేదు. ఆయన రాజైయున్నట్టు చెప్పుకున్నాడని పిలాతు ఎదుట "నేరారోపణ జరిగింది" (లూకా 23:2), దాన్ని ఆయన కాదనలేదు (మత్తయి 27:11). తన్ను యూదులకు రాజుగా చేసికొన్నాడనే "నేరానికే" ఆయన రోమా సిలువపై మరణించవలసివచ్చింది (యోహాను 19:19-22). ఆయన దైవికమైన రాజునని చెప్పిన విషయాన్ని క్రీస్తు శత్రువులు కాదన్నారు; వారి దృష్టిలో ఆయన కేవలం సంకటం కలిగించేవాడు గనుక మరణానికి పాత్రుడు.

దీనినంతటిని మనస్సులో ఉంచుకొని, "నీ అభిప్రాయమేమని?" నేను నిన్ను అడుగుతున్నా. తాను దేవుని కుమారుడనని చెప్పుకొన్నప్పుడు, ఆయన దేవదూషణ చేసినట్టు నీవు నమ్ముతావా - లేదా ఆయన నిజముగా దేవుని కుమారుడేయని అంగీకరించడానికి యిష్టపడతావా? రాజకీయ తిరుగుబాటును ప్రేరేపించిన వాడు క్రీస్తు రాజ ద్రోహీ అని నీవు నమ్ముతున్నావా - లేక ఆత్మసంబంధముగా ఆయన "రాజులకు రాజును, ప్రభువులకు ప్రభువును" అయ్యున్నట్టు అంగీకరించడానికి యిష్టపడుతున్నావా (ప్రకటన 19:16)? ఏదియేమి జరిగినా, నీవు ఆయన పాలితుడవై, నీ యిష్టాన్ని ఆయన చిత్తానికి లోబరచుకొనడానికి యిష్టపడతావా (లూకా 6:46)? నేను దీన్ని మరలా అంటున్నా - ఆయన దేవుని కుమారుడని, నీ జీవితానికి ప్రభువని నీవు అంగీకరించనంతవరకు, క్రీస్తు "నిర్దోషి"యని స్థిరంగా నీవు ఉచ్చరించలేవు.

జీవితంలో స్వయంగా చేసిన ఏ పాపానికిగాను క్రీస్తు రోమా సిలువకెక్కలేదు.

అతడు సిలువకెక్కింది ఇతరుల జీవితంలోని పాపాలను మోయుటకే.[23] ఒకానొకప్పటి శుక్రవారం నాడు న్యాయం, అసూయ, అజ్ఞానం, సర్దుబాటు మొదలైనవాటివల్ల కొరబోయింది (మత్తయి 27:18; అపొ. 3:17; మార్కు 15:15). యేసు ఎవ్వరో తెలుసుకోలేని వారు నేటికి అంధకారంలోనే ఉన్నారు – మరికొందరు యేసును గూర్చి ఇతరులు చెప్పిన దాని బట్టి దురభిప్రాయ మేర్పరచుకున్నారు. ఇక ఇతరులు లేఖనాలు వాస్తవంగా అతనిని గూర్చి ఏమి బోధిస్తున్నాయో తెలియనివారు చాలామంది యేసు పక్షాన నిలువలేకున్నారు. ఎందుకంటే పిలాతులాగే వారు "జనసమూహమును సంతోషపెట్టుటకు మనస్సుగలవారై" యున్నారు (మార్కు 15:15).

సన్‌హెడ్రిన్ విచారణలో యేసు ఉండగా, వారి సంకుచిత మనస్సులను అతడు సభకు సూచించాడు: "–నేను [క్రీస్తునని] మీతో చెప్పిన యెడల మీరునమ్మరు. అదియుగాక నేను మిమ్మును అడిగిన యెడల మీరు నాకు ఉత్తరము చెప్పరు" (లూకా 22:67, 68). ఆయన చెప్పుకునే సంగతులను గూర్చి తీవ్రంగా పరిశీలించే మనస్సు వారికి లేదు. క్రీస్తు ఏమని చెప్పుకున్నారో, ఆయన అదే అయ్యున్నారని యథార్థమైన ఏ హృదయాన్నైనా ఒప్పించడానికి క్రీస్తు జీవితాన్ని చదివితే చాలు.[24] నీవింతకు ముందు క్రీస్తునందలి విశ్వాసం ఉంచక పోతే ఆయన నిర్దోషి అనేదే నీ తీర్మానమై ఉండాలని నా నిరీక్షణ, ప్రార్థనయై ఉంది. "తప్పులేదు–ఎందుకంటె–యేసు క్రీస్తనీ ఆయన జీవంగల దేవుని కుమారుడనీ నా పూర్ణహృదయంతో నేను నమ్ముతున్నాను!" (మత్తయి 16:16 చూడు).

## ముగింపు

"యేసు పట్ల నీ తీరేమిటి?" అనే ప్రశ్నను అడిగాం. ఇది తీర్మానం చేసికొనే సమయం Albert Simpson యిలా రాశాడు,

> యేసు పిలాతు హాలులో నిలిచియున్నాడు,
> స్నేహితులులేని, విసర్జించబడి, అందరిచే ద్రోహం చేయబడినట్టు;
> ఆలకించు! ఈ సత్వర పిలుపుకు అర్థమేమి!
> యేసు పట్ల నీ తీరేమిటి?
>
> యేసు యింకను విచారణలో నిలిచియున్నాడు,
> కావాలనుకుంటే నీవు ఆయనకు అసత్యంగా ఉండవచ్చు;
> మంచిద్వార నీవు నమ్మకంగా లేక చెడ్డగా ఉండవచ్చు;
> యేసు పట్ల నీ తీరేమిటి?
>
> పిలాతు ప్రయత్నించినట్టు నీవు ఆయనను తొలగిపోతావా,
> లేక ఏది యేమైనా ఆయనను కోరుకుంటావా?
> ఆయన నుండి దాగడానికి వ్యర్థంగా పోరాడతావు,
> యేసు పట్ల నీ తీరేమిటి?
>
> నా స్నేహితుడా, యేసు పట్ల నీ తీరేమిటి?
> తటస్థంగా నీవు ఉండలేవు:
> ఒకనాడు నీ హృదయం నిన్ను అడుగబోతుంది, ఓ స్నేహితుడా,

"యేసు నాలో ఏమి చేయును?"[25]

యూదులు గాని, పిలాతు గాని గుర్తించలేక పోయిందేమంటే – వారి ఎదుట యేసు నేర విచారణకై నిలబడినప్పుడు, వారు కూడ నేరవిచారణలోనే నిలిచియున్నట్టు గుర్తించలేదు. వారు క్రీస్తుకు మరణదండన విధించడంతో తమ్మును తామే నేరస్థులని తీర్పు తీర్చుకున్నారు. కొన్ని సంవత్సరాలలోనే పిలాతు తన ఉద్యోగాన్ని కోల్పోయి, ఆత్మహత్యచేసికొన్నాడు;[26] కొద్ది దశాబ్దాల అనంతరం, యెరూషలేము నాశనం అయింది. యేసును గూర్చిన నేటి నీ ఆలోచన నీ నిత్యత్వానిపై ప్రభావాన్ని కనుపరచనైయుంది (మత్తయి 10:32, 33; 2 తిమోతి. 2:12 చూడు). నీవు మారుమనస్సు పొంది, ఆయనయందలి నీ విశ్వాసాన్ని ఒప్పుకొని, ఆయన చిత్తానికి నేరుగా లోబడియుండు (లూకా 13:3; మత్తయి 10:32; మార్కు 16:15, 16).

## నోట్సు

"యేసు తీర్పులో నిలిచారు" అని దీనికి మరో పేరు పెట్టవచ్చు.("క్రీస్తు జీవితం, 2" "దేవునితో సమానముగా ఉండు"లోని నోట్సు చూడు.) యేసు దైవమైయున్నాడనే రుజువులను సంక్షిప్తంగా దీనికి కలుపవచ్చు. "దేవుని కుమారుడు" రెండవ సెక్షన్నుండి ఈ అంశం మీద పలు విషయాలను గమనించవచ్చు.

---

సూచనలు

[1]ఈ ప్రసంగానికి సంబంధించిన లేఖన భాగాలు: మత్తయి 26:57, 59–68; 27:1, 2, 11–31; మార్కు 14:53, 55–65; 15:1–20; లూకా 22:54, 63–71; 23:1–25; యోహాను 18:12–14, 19–24, 28–40; 19:1–16. [2]మనలను రక్షించడానికి యేసు ఎందుకు చనిపోయాడో వివరించడం వలన చెలరేగిన ఆక్షేపణలకు సమాధానం చెప్పవచ్చు. ఈ విషయాన్ని "క్రీస్తు జీవితం, 7"లో వివరించాను. [3]ఈ ప్రసంగం యేసు విచారణను గూర్చిన పాఠాలను కొనసాగించని యెడల ఆయన న్యాయ విచారణను రివ్యూ చేయి. [4]అమెరికా విశ్వ విద్యాలయాలలో హార్వర్డ్ ప్రసిద్ధి గాంచింది. [5]Raymond E. Brown, *The Death of the Messiah*, vol.1 (New York: Doubleday, 1994), 330. [6]*The Mishna* and *The Gemara* కలిసి *The Talmud* అవుతుంది – నేడు యూదుల కార్యకలాపాలను అది నడిపిస్తుంది. [7]This list is a summary from a variety of sources, including Brown, 358-59, and Bruce Corely, "Trial of Jesus," *Dictionary of Jesus and The Gospels*, eds. Joel B. Green and Scot McKnight (Downers Grove, Ill.: Inter Varsity Press, 1992), 851. [8]అరిమతయియ యోసేపు –"సజ్జనుడును నీతిమంతుడునైయుండి వారి ఆలోచనకును వారు చేసిన పనికిని సమ్మతించలేదు" అని లూకా ప్రత్యేకంగా సూచించాడు (లూకా 23:51). ఈ తీర్మానం చేసినప్పుడు యోసేపు లేడు (లూకా 23:51 పై, "క్రీస్తు జీవితం, 7"లో చూడు). "అందరు" అని మార్కు, లూకాలు ఉపయోగించడంలో అత్యధికమైన మెజారిటీ అనే అర్థం కావచ్చు. (మార్కు 1:5లోని "అందరు" అనే దానిపై "క్రీస్తు జీవితం, 1"లో చూడు). [9]యూదుల కోర్టు యేసును అలా న్యాయవిచారణ చేసి ఉండవచ్చునంటూ సువార్త రచనల వర్ణనను కొందరు నిరాకరించారు. సువార్త లేఖికులు దైవప్రేరేపణనుబట్టి సత్యాన్నే దాఖలు చేశారు. ఆ విషయం నమ్మకుంటేనే ఈలాటి వాదం వచ్చింది. [10]కొందరు దీనికి బదులుగా "సక్రమము కాని" అని ఉపయోగిస్తారు అయితే "చట్ట విరుద్ధం" అనే పదమే సరియైనది.

[11]ఇరువది యైదు చట్ట విరుద్ధమైనవి ఉన్నాయని నమ్ముతారు. [12]పట్టికను ఇంకా పొడిగించవచ్చు. ఉదాహరణకు, మిస్నా ప్రకారం సాక్షియైనవాడు న్యాయాధిపతిగా నడుచుకోరాదు (సన్హెడ్రన్ 5.1), అయితే యేసు "దేవ దూషణ" (లూకా 22:71) చేసాడు అనడానికి సన్హెడ్రిన్ సభ్యులు సాక్షులును, తీర్పరులును అయియున్నారు. [13]Warren W.

Wiersbe, *The Bible Exposition Commentary*, vol. 1 (Wheaton, Ill.: Victor Books, 1989), 377. [14]A. N. Sherwin-White, "Pilate, Pontius," *The International Standard Bible Encyclopedia*, rev., gen. ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 3:868. [15]Corley, 849. [16]Walter Wangerin, Jr., *The Book of God: The Bible as a Novel* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1996), 796. [17]కనీసం ప్రభువు పిలాతును తన భద్రతలోనికి తీసికొని యుండవలసి యుంది. [18]ఈ సందర్భంలో లూకా, యోహానుల రచనలను వేరువేరు సంఘటనలను దాఖలుచేసి యుండక పోవచ్చు. [19]కష్టము అనేది నేర నిరూపణలోని "ప్రమాదమును" తెలియజేస్తుంది. [20]యూదులతో పేతురు యొక్క నిలకడలేని సంబంధాన్ని రివ్యూ చేయి.

[21]H. I. Hester, *The Heart of the New Testament* (Liberty, Mo.: Quality Press 1963), 211. [22]ఆయన శత్రువులు "తప్పుడు సాక్షాలను" వెదకారంటే (మత్తయి 26:59), నిజమైన సాక్ష్యంవలన ఆయనపై నేరం మోపలేరని దాని భావం వ్యక్తమౌతుంది. [23]యేసు మన పాపముల నిమిత్తమై చనిపోయినందున (1 కొరింథీ. 15:3), మన పాపములంతటి నిమిత్తము ఆయనను సిలువ వేసిరి. ఈ విషయాన్ని "క్రీస్తు జీవితం, 7"లో చర్చిస్తాను. [24]యేసు దైవత్వానికి రుజువులను దీనితో చేర్చి వివరించ వచ్చు. [25]Albert Simpson, "What Will You Do with Jesus?" *Songs of Faith and Praise*, comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994). [26]"పొంతి పిలాతు మరియు (యేసు మరణం)" అనే అనుబంధపు పాఠములో ఎక్కువ వివరించబడింది.